## కోణం ఫౌండేషన్ 'కృషి' కార్యక్రమం అభినందనీయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి, ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖులు

రామగిరి, జూలై 28 : సుస్థిర వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులను సాధించేలా రైతులను ప్రోత్సహించేలా కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'కృషి' కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో నల్లగొండకు చెందిన ఉపాధ్యాయుడు కోణం శ్రీనివాస్ కుమారుడు సాందీప్ నిర్వహించే 'కృషి' కార్యక్రమం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 8సంవత్సరాలుగా భారతీయ రైతాంగం స్థితిగతులను అంచనా వేస్తూ వ్యవసాయ రంగంలో దిగుబడులు పెంచేలా ప్రత్యేక యాప్ తయారు చేసి ఇప్పటికే ఒడిశాలలోని రాయగడ్, నాయగడ్ రైతులకు ఎంతో లాభం జరిగిందన్నారు. రైతులు వెబ్‌సైట్ https://konamfoundation.org, Krishi Glimpse: https://www.youtube. com/watch?v=j_hZcc-FJK4 లాగిన్ అయితే ఉచిత సమాచారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎంవీ.గోనారెడ్డి, కోణం ఫౌండేషన్ ప్రతినిధులు మహేశ్, నరేశ్ , తండ్రి కోణం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దోమలను నివారించి విష జ్వరాలను కట్టడి చేయాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మున్సిపల్ చైర్మన్, అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జూలై 28 : పట్టణంలో దోమలను నివారించి విష జ్వరాలను కట్టడి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైనేజీ సమస్యలు ఉన్న వార్డుల్లో ప్రతి రోజు శుభ్రం చేయాలని, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేస్తూ దోమలను పూర్తిగా కట్టడి చేసి డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టే ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమం, వన మహోత్సవంతోపాటు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## చందుపట్లలో అడిషనల్ కలెక్టర్ పర్యటన

నకిరేకల్ : చందుపట్లలో రాణి రుద్రమదేవి మరణ శిలాశాసనాన్ని కుటుంబ సమేతంగా పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

నకిరేకల్, జూలై 28 : మండలంలోని చందుపట్ల గ్రామంలో ఆదివారం అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర పర్యటించారు. కాకతీయుల వంశస్తురాలైన రాణి రుద్రమదేవి మరణ శిలాశాసనాన్ని కుటుంబ సమేతంగా సందర్శించారు. రుద్రమదేవి తవ్వించిన చెరువు, ఆమె ప్రతీకగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలోని రుద్రమదేవి చారిత్రక విశేషాలను అన్నింటిని సవివరంగా తెలుసుకున్నారు. చందుపట్లను పర్యాటక ప్రాంతాల జాబితాలో చేర్చాలని, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని వివేకానంద యువజన మండలి మాజీ అధ్యక్షుడు డాక్టర్ టంగుటూరి సైదులు అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ అథహర్ పర్వేజ్, కార్యదర్శి సూర్యప్రకాశ్, కె. వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందిస్తున్న బాలనర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్, జూలై 28 : మండల కేంద్రానికి చెందిన చిలకమర్రి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సయ్య గౌడ్ ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు అందజేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోగుల నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, పొడిచేటి సైదులు, రెడ్డిపల్లి మనోహర్, యర్కల మల్లేశ్, చికలమర్రి పోతులూరు, చిలకమర్తి రవి ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సీఐటీయూ

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి రాములు

రామగిరి, జూలై 28: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు డిమాండ్ చేశారు. నల్లగొండలో దొడ్డి కొమురయ్య భవనంలో ఆదివారం ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)ఆ ధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశ కార్యకర్తలకు రూ. 18 వేల ఫిక్స్‌డ్ వేతనం అందించాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆశాల సమస్యల పరిష్కారానికి ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్‌లో అధిక సంఖలో తరలివచ్చి విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా అధ్యక్షకార్యదర్శులు డి.మహేశ్వరీ, టి.వెంకటమ్మ, పెంజర్ల సైదులు, వసంత, పార్వతమ్మ, పద్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

## ఘనంగా అనగాష్టమి వ్రతాలు

దత్తాత్రేయ ఆశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు

మిర్యాలగూడ/ మిర్యాలగూడ టౌన్, జూలై 28 : ఆషాఢ మాస అష్టమి సందర్భంగా రైల్వే కాలనీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం అనగాష్టమి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకాల అనంతరం భక్తులు సామూహిక వ్రతాలు చేశారు. దంపతులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్, మట్టయ్య, సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాథరావు పాల్గొన్నారు.

## నల్లబెల్లం, పటిక పట్టివేత

చందంపేట(దేవరకొండ), జూలై 28 : సారా తయారికి ఉపయోగించే నల్లబెల్లం, అల్లం(పటిక) ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం రాత్రి పట్టుకున్నారు. గ్రామాల్లో సారా తయారీని నియంత్రించేందుకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్. ఎస్టీఫ్‌టీం ఆధ్వర్యంలో దేవరకొండలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మహారాష్ట్రలోని లాథూర్ నుంచి వ్యానులో తీసుకొస్తున్న 42 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 క్వింటాల పటిక లభించింది.

లాథూర్‌లో రూ.40లకు నల్లబెల్లం కొనుగోలు చేసి ఇక్కడ రూ.100 లకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలినట్లు అధికారులు తెలిపారు. సుమారు రూ.4.50 లక్షల విలువైన బెల్లం, వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదుచేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎస్టీఫ్ టీంలీడర్ అంజిరెడ్డి తెలిపారు. ఈ తనిఖీలో పాల్గొన్న టీంలీడర్ అంజిరెడ్డి, ఎస్ఐ సాయికిరణ్, బృందం సభ్యులను ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి, జాయింట్ కమిషనర్ ఖురేషి అభినందించారు.

మునుగోడు : బురదమయంగా మారిన గుండ్లోరిగూడెం గ్రామానికి వెళ్లే రోడ్డు

శాలిగౌరారం : ఇటుకులపహాడ్ గ్రామానికి వెళ్లే రోడ్డు దుస్థితి

# రోడ్లిట్ల.. పోవుడెట్ల..

- అధ్వానంగా గ్రామీణ రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

శాలిగౌరారం, జూలై 28 : శాలిగౌరారం మండల కేంద్రం నుంచి (రైతు వేదిక)బైరవునిబండకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలతో బురదమయంగా మారింది. ఇది పేరుకు రోడ్డు అయినా ఇటీవల కురుస్తున్న వర్షానికి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అధ్వానంగా మారడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో లైట్ల ఫోకస్‌తో బైక్‌లపై వెళ్లే వారు ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుంది. అంతే కాకుండా రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడంతో రైతులు ఈరోడ్డు గుండానే ప్రయాణం చేసి రైతు వేదిక వద్దకు చేరుకోవాల్సి వస్తున్నది. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని, తాత్కాలికంగా నైనా మట్టి పోసి రాకపోకలు సాఫీగా సాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మాదారం కలాన్ గ్రామం నుంచి ఇటుకులపహాడ్ గ్రామానికి వెళ్లే రోడ్డు కూడ ఇదే పరిస్థితి నెలకొంది. 4 కిలోమీటర్ల దూరానికి నరకయాతన పడుతూ గ్రామానికి చేరుకోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వం రోడ్డు నిర్మాణం కోసం శిలాఫలకం చేసినప్పటికీ ఏమైందో ఏమో గాని నేటికి పనులు చేపట్టనేలేదు.

- మునుగోడు : ఇటీవల కురుస్తున్న వర్షాలకు దాదాపు అన్ని గ్రామాల్లో అంతర్గత, గ్రామీణ లింకు రోడ్లు అధ్వానంగా మారాయి. నడిచేందుకు వీలు లేకుండా ఉండడంతో ఆయా గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా గుండ్లోరిగూడెం వెళ్లే దారి గుంతలు పడి బురదమయంగా మారింది.
- చందంపేట : చందంపేట మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామానికి వెళ్లే రహదారి బురదమయంగా తయారైంది. దాంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంటుందని వాహనదారులు వాపోతున్నారు. సుమారు 3 కి.మీ. మేర దారి బురదతో పాటు కంకర తేలడంతో కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చందంపేట :బురదమయంగా తెల్దేవర్‌పల్లి రహదారి

శాలిగౌరారం నుంచి బైరవునిబండకు వెళ్లే ప్రధాన రహదారిపై బురద

## బోనం మెత్తిన నందికొండ

బోనంతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

నందికొండ, జూలై 28 : నందికొండ పైలాన్‌కాలనీలోని శ్రీ పోచమ్మ దేవాలయంలోని అమ్మవారికి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించా రు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారి దర్శనంకు బారు లు తీరి తమ మొక్కులను చెల్లించుకున్నారు.భక్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సర్పించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా పోలీస్, ఆలయ కమిటీ సభ్యులు భద్రత చర్యలను తీసుకున్నారు.

పోటీల్లో పాల్గొన్న ధరావత్ సురేశ్

### వీల్‌చైర్ బాస్కెట్ బాల్ పోటీల్లో తెలంగాణకు సిల్వర్ మెడల్

తిరుమలగిరి(సాగర్), జూలై 28: భారత్ స్పోర్ట్స్ ట్రస్ట్, సిత్రులి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోయంబత్తూర్‌లో ఈనెల 25 నుంచి 27వరకు పురుషుల సౌత్ జోన్ వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో తెలంగాణ, కర్ణాటకకు మధ్య జరిగిన పోటీల్లో సిల్వర్ పతకం రాష్ట్ర జట్టుకు సిల్వర్ పతకం దక్కింది. బృందంలో మండలంలోని రంగుండ్ల గ్రామానికి చెందిన ధరావత్ సురేశ్ ఫైనల్‌లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. దాంతో అక్టోబర్‌లో జరిగే నేషనల్ మ్యాచ్‌కు తెలంగాణ వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ బృందం అర్హత సాధించింది.

## ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచాలి : డీఈఓ భిక్షపతి

అవగాహన కల్పిస్తున్న డీఈఓ భిక్షపతి

నార్కట్‌పల్లి, జూన్ 28: ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామాల్లో యువత, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని డీఈఓ భిక్షపతి సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బ్రాహ్మణవెల్లెంలలో జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆయన 'ప్రభుత్వ బడులను కాపాడుదాం.. మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సింహ, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బొడిగె నర్సింహ, ధర్మయ్య, ఉపాధ్యాయులు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బత్తుల ఊషయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హాలియా, జూలై 28 : హాలియాలోని నాగార్జున ఉన్నత పాఠశాలకు చెందిన 2006-07 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం హాలియాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. 17 ఏండ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. అనంతరం తమతో విద్యనభ్యసించి మృతి చెందిన విద్యార్థుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మనాది రవీందర్, యాద సతీశ్, సైదానాయక్, చాపల శ్రీనివాస్, కరీం, ఎల్లయ్య, సునీల్, సత్యనారాయణ, రాము, రమేశ్ పాల్గొన్నారు.

### ఆర్మీ జవాన్ మహేశ్ కుటుంబానికి పరామర్శ

హాలియా, జూలై 28: ఆర్మీ జవాన్ ఈరేటి మహేశ్ కుటుంబాన్ని ఆదివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించారు.మహేశ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఫౌండేషన్ తరుపున మహేశ్ తల్లిదండ్రులకు రూ. 50 వేలు అందజేశారు. అనుముల మాజీ ఎంపీపీ సుమతీపురుషోత్తం, యడవల్లి దిలీప్‌రెడ్డి, నడ్డి లింగయ్య, జనార్దన్ ఉన్నారు.

### రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి : సీపీఐ

రామగిరి, జూలై 28 : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ పిలుపునిచ్చారు. నల్లగొండలోని మగ్దూం భవనంలో ఆదివారం నిర్వహించిన సం ఘం జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ ఏడాది కేంద్రం బడ్జెట్‌లో 24 శాతం ఎరువులపై సబ్సిడీ తగ్గించి మోసం చేసిందన్నారు సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ. మోహినుద్దీన్, గురిజ రామచంద్రం, బిల్లా కనకయ్య, దోటి పాండరి పాల్గొన్నారు.

### 'హాస్టళ్లల్లో వసతులు కల్పించాలి'

కట్టంగూర్, జూలై 28 : ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరిపడా వసతులు కల్పించాలని కుల వివక్ష పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను ఆదివారం సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, సిబ్బందిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఒంటిపాక కృష్ణ, బొల్లు రవీంద్రకుమార్, చిలుముల రామస్వామి రవి, సైదులు పాల్గొన్నారు.

- నార్కట్‌పల్లి : బ్రాహ్మణ వెల్లెంలలోని ఎస్సీ బాలికల హాస్టల్, నార్కట్‌పల్లి బీసీ బాలుర హాస్టళ్లలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సర్వే నిర్వహించారు. బొల్లు రవీందర్, దండు రవి పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్టళ్లను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం పరిశీలించారు.ఆ సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ వసతిగృహాల్లో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు గోపగోని ఉదయ్, అనిల్, కార్తీక్, వినయ్, మహేశ్ పాల్గొన్నారు.

### పేకాడుతున్న నలుగురి అరెస్ట్

మర్రిగూడ,జూలై 28 : మండలంలోని కమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల బోజ్యాతండా శివారులో ఆదివారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి 4 గురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ రంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఈ దాడుల్లో 4 గురు పేకాటగాళ్లను అరెస్ట్ చేశామని వారి నుంచి రూ.18,100 నగదు, 4బైక్‌లు, 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో ఎల్లంకి జయ(కొండాపురం),కల్లెట్ల శంకరయ్య(కొట్టాల),బోయశంకర్(చీకటిమామిడి), బోయ పర్తి సంజీవ(చీకటిమామిడి)ను అరెస్ట్ చేయగా పగిళ్ల శ్రీను(కొంపల్లి), జనగాం శంకరప్ప(దామురభీమనపల్లి)పరారీలో ఉన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నకిరేకల్, జూలై 28 :మండలంలోని కడపర్తి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 7.00 నుంచి మధ్యాహ్న 12.00 గంటల వరకు కడపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో గల కడపర్తి, చందంపల్లి, గొల్లగూడెం, నోముల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సాయిగణేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### చలో హైదరాబాద్‌ను విజయ వంతం చేయాలి : సీఐటీయూ

చిట్యాల, జూలై 28 : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30 నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ పిలుపునిచ్చారు. చిట్యాలలో ఆదివారం జరిగిన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మండల సమావేశంలో ఆయ న మాట్లాడారు. పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనా లను 26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సిరిపంగి యాదయ్య, నందిపాటి గణేశ్, యాదమ్మ, లక్ష్మీ నర్సింహ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లలో చిల్లర దందా

- రూ.6 ఎగవేస్తున్నారని లబ్ధిదారుల ఆరోపణ
- చిల్లర తెస్తేనే ఇస్తామంటున్న బీపీఎంలు

నకిరేకల్ : ఓ గ్రామంలో పింఛన్ తీసుకునేందుకు వేలిముద్ర వేస్తున్న పింఛనుదారుడు(ఫైల్)

నకిరేకల్, జూలై 28 : చిల్లర సాకుగా చూపుతూ ఆసరా పింఛన్లలో రూ.6 ఎగవేస్తున్నారన్న ఫిర్యాదులు నకిరేకల్ సబ్ పోస్టాఫీసు పరిధిలో అందుతున్నాయి. నకిరేకల్ ఎస్ఓ కింద 18 బ్రాంచీ పోస్టుఫీసులు ఉన్నాయి. వీటికి ఒక్కో బ్రాంచీకి ఒక్కో పోస్టు మాస్టరు ఉన్నారు. నకిరేకల్ మండలంలో 17 గ్రామ పంచాయతీలకు 1,861 వృద్ధాప్య (రూ.2,016), 1,588 వితంతు (రూ.2,016), 971 వికలాంగులు (రూ.4,016), 407 గీతకార్మికులు (రూ.2,016), 63 చేనేత కార్మికులు (రూ.2,016), 125 ఒంటరి మహిళలు (రూ.2,016)కలిపి మొత్తం 5,015 మందికి నెలకు రూ.1,19,91,760 అందజేయాల్సి ఉంది. ఈ పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం బ్రాంచీ పోస్టు మాస్టర్(బీపీఎం)ల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నది. లబ్ధిదారులకు పింఛను ఇచ్చే క్రమంలో చిల్లర తెస్తేనే రూ. 6 ఇస్తామని బాహటంగానే పింఛనుదారులకు, వారిపై దురుసుగా ప్రవర్తించడం గమనార్హం. చేసేదేమీ లేక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు వెనుదిరిగిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక శాతం గ్రామాల్లో బీపీఎంలు చిల్లర సాకుగా చూపి రూ. 6 ఇవ్వకపోవడం వల్ల నకిరేకల్ మండలంలో నెలకు రూ. 30,090, సంవత్సరానికి రూ.3,61,080 డబ్బులు మాయమవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. సంప్రదాయంగా పెట్టిన రూ. 16లో రూ. 6 ఇవ్వకుండా పంపిస్తున్నారంటూ వృద్ధులు, దివ్యాంగులు చెప్పుకొస్తున్నారు. పింఛను మొత్తం రూ.16తో సహా అడిగి తీసుకోవాలని, మధ్య దళారీలను నమ్మవద్దని, పింఛను పొందేందుకు ఎవరికి ఎలాంటి సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదని డీఆర్డీఓ నాగిరెడ్డి పదే పదే చెబుతున్నప్పటికీ ఇలాంటి సంఘటన జరగడం గమనార్హం.

### మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం

గ్రామాలలో బ్రాంచీ ఆఫీసుల నుంచి రూ.16 గాని, రూ.6 గాని ఇవ్వడం లేదని ఇంతవరకు మా దృష్టికి రాలేదు. ఒకవేళ ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ప్రతి బ్రాంచీకి మూడు నెలలకు ఒకసారి తనిఖీ నిర్వహిస్తాం. బ్రాంచీల వారీగా డబ్బులు పంపిస్తాం. బీపీఎంలు వాటిని పింఛనుదారులు అందజేస్తారు. పైన ఉన్న రూ.16 గానీ, రూ.6 గానీ పింఛనుదారులకు ఇవ్వాలని బీపీఎంలను ఆదేశించాం.

– ఎంఓ వేణుశర్మ, నకిరేకల్

## నకిరేకల్‌లో గోరింటాకు ఉత్సవం

నకిరేకల్ : డాక్టర్స్‌కాలనీలో వీఎస్‌కే ఎన్‌క్లేవ్‌లో గోరింటాకు ఉత్సవం నిర్వహిస్తున్న మహిళలు

నకిరేకల్, జూలై 28 : ఆషాఢ మాసం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలోని వీఎస్‌కే ఎన్‌క్లేవ్‌లో ఆదివారం గోరింటాకు ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరింటాకు రోకలితో దంచుతూ పాటలు పాడుతూ ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో గోరింటాకు ఉత్సవం నిర్వహిస్తామని, తెలుగు సంప్రదాయాలను పరిరక్షించుకోవడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వీరవెల్లి రాగకవిత, దోసపాటి వనజ, గుండా స్రవంతి, బ్రహ్మదేవర స్వప్న, శ్రీకాకోళ్ల హైమావతి, వీర్లపాటి విజయమ్మ, రాచకొండ పద్మ, కొండ్లే మంజుల, కొండ్లే శైలజ పాల్గొన్నారు.

## ముగిసిన అండర్-13 బ్యాడ్మింటన్ సెలెక్షన్స్

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందించిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ, జూలై 28: పట్టణంలోని క్లియో స్పోర్ట్స్‌లో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల అండర్-13 బ్యాడ్మింటన్ సెలక్షన్స్ ఆదివారం ముగిశాయని ఎన్‌డీబీఏ జిల్లా సెక్రటరీ రంగారావు తెలిపారు. ఎంపికైన క్రీడారులు ఆగస్టు 8 నుంచి 11 వరకు రాష్ట్ర స్థాయి పోటీలకు హైదరాబాద్ గచ్చిబౌలి గోపిచంద్ అకాడమీ అతిథ్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు టి.అక్షిత్‌రెడ్డి, జి.దీపక్‌నాయకుడు, స్రేష్ఠారావు, నేవిరెడ్డి, కార్తికేయ, తనీశ్‌రతన్, కార్తికేయ, బాలగంగాధర్‌రెడ్డి, అన్విరెడ్డి, శ్రీహితలకు అయన సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

## ధర్మరక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

త్రిపురారం, జూలై 28 : మండలంలోని లోక్యాతండా గ్రామానికి చెందిన ధనావత్ కొండల్‌నాయక్‌కు ప్రమాదంలో కాలు, తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ధర్మ రక్షా ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల నవీన్‌కుమార్ ఆదివారం ఆయనను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందించారు. అలాగే రూప్లతండాకు చెందిన ధనావత్ నాగనాయక్ అనారోగ్యంతో కుడి కాలు తొలగించగా అతడి కుటుంబానికి రూ.5 వేల సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి మేదరి సైదులు, సభ్యులు పాల్గొన్నారు.

### 'బీసీ జనగణన చేపట్టాలి'

మిర్యాలగూడ, జూలై 28 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాలని బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్ అన్నార